01ATP19F_01ATP19F.qxd 19-02-2026 PM 11:22 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 పేజీలు : 04


# ఆర్డీటీ సంస్థ సమస్యకు త్వరలోనే పరిష్కారం

- కేంద్ర హోంశాఖ మంత్రితో మాట్లాడాను
- అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ



సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, ఎం.ఎస్.రాజు, సురేంద్రబాబు

**మడకశిర టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

అనంతపురంజిల్లా ప్రజలకు అనేక సేవలందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) సంస్థ సమస్య అతి త్వరలోనే పరిష్కారం అవుతుందని ఉమ్మడి అనంతపురంజిల్లా ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, ఎం.ఎస్.రాజు, అమిలినేని సురేంద్రబాబు లకు గురువారం అమరావతి సచివాలయం లో ముఖ్య మంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ కు సంబంధించిన విషయం కేంద్రం వద్ద పెండింగ్ ఉందని, తక్షణమే ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని అసెంబ్లీలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు మాట్లాడుతూ: ఆర్డీటీ సమస్య పరిష్కారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నమన్నారు.. అనంతపురం జిల్లా సత్యసాయి జిల్లాల ప్రజలకు ఆర్డీటీ సంస్థ చాలా ముఖ్యమైనది. ఆర్డీటీని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆర్డీటీ సంస్థ విషయాన్ని కేంద్రంతో ఇప్పటికే పలుమార్లు చర్చించమని తెలిపారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా ఈ సమస్య పట్ల సానుకూలంగానే ఉన్నారన్నారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారన్నారు .

ఈ ఏడాదైనా వాల్మీకి బోయలను

# ఎస్టీల్లో చేర్చే అంశంపై గట్టి నిర్ణయాలు తీసుకోండి

- అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ విజ్ఞప్తి

**రాయదుర్గం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

వెనకబడ్డ వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఓ శాశ్వత పరిష్కారాన్ని సూచించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో గురువారం ఆయన వాల్మీకి బోయల అంశం గురించి ప్రస్తావించారు. ఆరు దశాబ్దాలకు పైగా అనేక కమిటీలు సిఫార్సు చేస్తున్నా, వ్యక్తులు ప్రయత్నిస్తున్నా ఈ అంశం కొలిక్కి రావడం లేదన్న తీవ్ర ఆవేదన వాల్మీకి బోయల్లో వ్యక్తమవుతోందన్నారు. ఇటీవల మంత్రి నారా లోకేష్ బాబు పుట్టపర్తి పర్యటన సందర్భంగా జిల్లాలోని టీడీపీ వాల్మీకి ప్రజాప్రతినిధులు కలసి ఆయన దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో 2017లో అసెంబ్లీలో దేనిపై తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తుచేశారు. తదనంతరం భారత జనగణన కమిషన్ ఉప డైరెక్టర్ జనరల్ ఆరు ప్రశ్నలతో రాష్ట్రాన్ని వివరణ కోరగా, 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ. ప్రభుత్వం వాటికి సమాధానం ఇవ్వకపోగా మరో కమిషన్ నియమించి రాయలసీమ ప్రాంతానికి చెందిన వాల్మీకులను మాత్రమే ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా సిఫార్సు చేయడంతో సమస్య కొలిక్కి రాలేదన్నారు. ఒకప్పుడు వాల్మీకి బోయలతో సమానంగా డీనోటిఫైడ్ ట్రైబ్స్ జాబితాలో ఉండిన ఎరుకుల, యానాదులను ఇదివరకే ఎస్టీలుగా గుర్తించగా, తాము మాత్రం బీసీలుగానే మిగిలిపోయామన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ భార్గవి తాజాగా ప్రభుత్వానికి పంపిన లేఖలో ప్రభుత్వమే ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారన్నారు. కేంద్రంలో కూడా ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటంతో ఈసారి ఎలాగైనా తమ ఆశలు నెరవేరుతాయని వాల్మీకి బోయలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటున్న ఈ మూడేళ్లలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సూచించాలని కోరారు. అందుకు అనుగుణంగా కేంద్రానికి ఆరు అంశాలపై సమగ్ర వివరణ ఇచ్చేలా చూడాలని విన్నవించారు. పొరుగునున్న కర్ణాటక రాష్ట్రంలో వాల్మీకి, బోయలను ఎస్టీలుగా గుర్తిస్తున్నారని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు వివరణ ఇచ్చారు. కేంద్ర సోషియల్ జస్టిస్ మినిస్టర్ తో కూడా ఈఅంశం ప్రస్తావించడం జరిగిందన్నారు. ఇది తీర్చలేని సమస్య అయితే కాదని, ఈసారి తప్పక గట్టిగా ప్రయత్నిద్దామని హామీ ఇచ్చారు. తన నియోజకవర్గమైన రాయదుర్గంతో పాటు ఆదోని ఒకప్పుడు బళ్లారి జిల్లాలో ఉండేవని ఎమ్మెల్యే కాలవ గుర్తుచేశారు. ప్రస్తుతం బళ్లారి జిల్లాలో తమ బంధువులందరూ ఎస్టీ.లుగా ఉన్నారన్నారు. తాము మాత్రం బీసీ.లుగానే మిగిలిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

# దున్నుకుంటే అక్రమం..దండుకుంటే సక్రమమా..!

- ❖ దళితులు దున్నుకుంటున్న భూమిపై కన్ను
- ❖ అధికారులను అడ్డుపెట్టుకొని అడ్డంకులు
- ❖ రెవెన్యూ అధికారుల గూడుపుఠాణి



దళితులకు అడ్డంకులు సృష్టించడంతో అధికారుల తనిఖీ

**యాడికి(తాడిపత్రి),ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**

**దండుకుంటే సక్రమమా:-** దేవాలయాల్లో సేవలు చేసే వారికి అర్చక ఇనామ్, మంగళి ఇనామ్, వడ్డెర ఇనామ్, భోగం ఇనామ్ వంటి తదితర పేర్లతో ఆయా వర్గాల మనుగడ కోసం కేటాయించిన ఇనామ్ భూములను అమ్మడం, కొనడం నిషేధం. కానీ యాడికిలోని చెన్నకేశవస్వామికి చెందిన భూమిలో 57 మందికి రెవెన్యూ అధికారులు 152 ఎకరాలకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చేసి అన్యా క్రాంతం చేసేశారు.ఓ మాజీ ప్రజాప్రతినిధి తన సహచరులతో కలసి ఈ ఇనామ్ భూములకు సంబంధించిన సర్వే నం.1275లో 2 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకొని పాసు పుస్తకానికి దరఖాస్తు చేసుకోగా అప్పటి తహసీల్దార్ తిరస్కరించడంతో సదరు భూమిని మరొకరికి కౌలుకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నాడు. వీటిని ఏ రెవెన్యూ అధికారి, ఏ దేవాదాయ శాఖ అధికారి అడ్డుకోలేరు.. అడ్డుకోరు.

**దున్నుకుంటే అక్రమమా:-** భూమిలేని పేదలకు పంచడానికి ఉద్దేశించిన బంజరు, రాళ్లగుట్టల్లో అయిదుగురు పేద దళితులు వ్యయ ప్రయాసలకోర్చి సాగు చేసుకునే ప్రయత్నం చేస్తుంటే సంబంధిత అధికారులు మూడేళ్లుగా ముప్పతిప్పలు పెడుతున్నారు. రాయల చెరువులోని సర్వే నం.728, 727లలోని 9.61 ఎకరాల్లోని రాళ్లగుట్టను చదును చేసుకొని పండ్ల మొక్కలు నాటుకోగా నాయకుల ఒత్తిడికి తలొగ్గిన అటవీ అధికారులు సదరు భూమి అటవీభూమి అంటూ ఆ పండ్ల మొక్కలను తొలగించి, జేసీబీతో చదును చేసినందుకు ఆ అయిదుగురు పేద రైతులతో రూ.61,600లు జరిమానా వసూలు చేశారు. అక్కడ సాగు చేసుకోకూడదంటూ హుకుం జారీ చేశారు.

### పట్టువీడని పేద రైతులు..అడ్డుకట్ట వేస్తున్న అధికారులు

రాయలచెరువుకు చెందిన పేద దళితులు కిషోర్, శివయ్య, బాలసుంకన్న, సతీష్, రామాంజినేయులు చెరువుకు సమీపంలోని సర్వే నంబర్ల 728(9.18ఎ),727(0.43)లోని 9.61 ఎకరాల భూమిని సాగు చేసుకునే ప్రయత్నం చేశారు. అటవీ అధికారులు అడ్డంకులు సృష్టించడంతో సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని పోయారు.అది అటవీభూమి కాదని, సర్వేచేసి నిర్ధారించమని రెవెన్యూ,అటవీ, సర్వే అధికారుల చుట్టూ నెలల తరబడి తిరిగారు. స్పందన లేకపోవడంతో చదును పనులు మొదలు పెట్టిన ప్రతిసారీ రెవెన్యూ, అటవీ అధికారులు అడ్డుచెప్పడమే తప్ప పరిష్కారం చూపలేదు. పట్టు వీడని దళిత రైతులు ఏకంగా జాతీయ ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకొనిపోయారు. దీంతో జిల్లా ఎస్పీ, ఏఎస్పీ, డీఎఫ్వో, ఎఫ్ఎస్వో, ఏడీ సర్వేయర్ వంటి అధికారుల్లో చలనం వచ్చి సర్వే నిర్వహించడం, అది అటవీ భూమి కాదని, రెవెన్యూ రికార్డుల్లో రాళ్లగుట్ట(కొండ)గా ఉందని నిర్ధారణ జరిగిపోయింది. అటవీ అధికారులు తొలగించిన పండ్ల మొక్కలకు పరిహారం, తమతో బలవంతంగా వసూలు చేసిన రూ.61,600 లు తిరిగి చెల్లించాలని వారు పట్టుపట్టారు. దీంతో ఓ రెవెన్యూ అధికారి ఈ పేద దళితులను పిలుచుకొని సదరు భూమిలో సాగు పనులు చేసుకోండని, అసైన్మెంట్ చేస్తామని, తన పేరు బయట పెట్టవద్దని గుట్టుగా చెప్పడంతో అన్ని అడ్డంకులు తొలగిపోయాయి కదా అని వారు తిరిగి సదరు భూమిలోకి దిగారు.

### మాజీ ప్రజాప్రతినిధి హుకుం

అన్ని అడ్డంకులు తీరిపోయాయని భూమిలోకి దిగిన దళితులకు ఓ మాజీ ప్రజాప్రతినిధి జోక్యంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది.సదరు భూమి వద్దకు వచ్చిన ఆ మాజీ ప్రజా ప్రతినిధి 'మీకు ఈ భూమి చేసుకోమని చెప్పిన నా కొడుకు ఎవర్రా..వానికి ఫోన్ చేసివ్వు అంటూ వెంటనే ఖాళీ చేయండని తమపై హుకుం ప్రదర్శించాడని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై ఫిర్యాదు చేయడానికి వెళితే పోలీసులు ఫిర్యాదు తీసుకోలేదని బాధిత రైతులు వాపోతున్నారు. ఈ విషయం బహిరంగమైతే తనకు ఇబ్బంది అవుతందని, వీరికి అనధికారికంగా బాసటగా నిలిచిన ఆ రెవెన్యూ అధికారి వీరిని పిలిచి అనునయించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. ఆ మాజీ ప్రజాప్రతినిధి అలా మాట్లాడటం తప్పేనని, తాను తమ సిబ్బందిని పంపించి, హద్దులు నిర్ణయించి సమస్య లేకుండా చూస్తానని సర్దిచెప్పినట్లు ఆ రైతులు చెబుతున్నారు. తదనుగుణంగా రెవెన్యూ సిబ్బందిని పంపించి వారు సాగు చేసుకున్న భూమి హద్దులను మరోసారి పరిశీలించడం కొసమెరుపు. రాయలచెరువులోని ఆ మాజీ ప్రజా ప్రతినిధికి చెందిన మద్యం దుకాణంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తుండటంపై ఎక్సైజ్ అధికారులకు ఆధార సహిత ఫిర్యాదు చేయడాన్ని జీర్ణించుకోలేకే తమ పట్ల దురుసుగా ప్రవర్తించాడని ఓ దళిత రైతు ఆరోపిస్తుండటం విశేషం. ఫిర్యాదు చేసినవారి వివరాలు ఎక్సైజ్ అధికారులు బహిర్గతం చేయడంపై కూడా సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



2024లో సర్వే నం.728,727లలో వీఆర్వో, సర్వేయర్ల పరిశీలన



దళితుల సాగులోని భూమిలో ప్రస్తుత వీఆర్వో పరిశీలన

రాప్తాడు నియోజవర్గంలో

# లక్ష ఎకరాల ఆయకట్టును స్థిరీకరించండి

- మంత్రి రామానాయుడుకి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి
- చెన్నేకొత్తపల్లి మండలంలోని ఎం.ఐ.ట్యాంకులకు నీరందించాలని కోరిన సునీత
- సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు



మంత్రి రామానాయుడుకి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సునీత

**అనంతపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త బ్యూరో**

హంద్రీనీవా ప్రాజెక్ట్ ఫేజ్-2 కింద రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గంలో 1,03,362 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె మంత్రిని ఆయన ఛాంబర్లో గురువారం కలిశారు. రాప్తాడు నియోజకవర్గంలో నెలకొన్న నీటి సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో గతంలో చేపట్టిన హంద్రీనీవా ప్రధాన కాలువ వివిధ ప్యాకేజీల నందు ప్రతిపాదించిన కొంత ఆయకట్టు స్థిరీకరణ కాకుండా తొలగించబడిందన్నారు. దీని వలన ఆరుతడి, మెట్ట భూములకు హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీరు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాప్తాడు, కనగానపల్లి, రామగిరి, సి.కే. పల్లి, కళ్యాణదుర్గం, ఆత్మకూరు, కూడేరు మండలాల్లోని రైతులు వర్షాభావ పరిస్థితులకు తీవ్ర ఇబ్బందులు

మిగతా 3లో..

# త్వరలో ఔటర్ రింగ్ రోడ్డు

- స్థానిక నాయకులతో బాలయ్య

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ పెరిగిపోతున్నందున ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని బాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం రాత్రి హిందూపురానికి చేరుకున్న బాలయ్యను గురువారం ఉదయం క్యాంపు కార్యాలయంలో స్థానిక టిడిపి నాయకులు కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డు అంశాన్ని ప్రస్తావించగా పై విధంగా బాలయ్య వివరాలు వెల్లడించారు. ఇప్పటికే తాను కేంద్ర మంత్రి గడ్కరీ తో మాట్లాడానని డిపిఆర్ రూపొందించి పంపాలని అక్కడి నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు వచ్చాయన్నారు. అభివృద్ధిలో ఏపీలో హిందూపురానికి ఐదవ స్థానం రావడానికి నాయకులు కార్యకర్తలు అధికారుల కృషి ఎంతో ఉందని ఎమ్మెల్యే అభినందించారు. నియోజకవర్గంలో దాదాపు అన్నిచోట్ల రహదారులు డ్రైనేజీలు నీటి వసతి మొదలగు అన్ని సదుపాయాలను కల్పిస్తూ శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు మంగేష్, జిల్లా మాజీ అధ్యక్షులు అంజనప్ప, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, నాగరాజు, ఆనంద్ కుమార్, అమర్నాథ్, చంద్రమోహన్ యాదవ్, అబూ బకర్, రాఘవేంద్ర, సుమో శీన, సతీష్, దుర్గా నాని, ఎర్రగడ్ల పవన్ కుమార్, యుగంధర్ తదితరులు ఉన్నారు.






బాలయ్యతో స్థానిక నాయకులు

# పీఏబీఆర్‌లో రా వాటర్ పంపింగ్ కోసం రూ.3.50 కోట్లు మంజూరు

-రాష్ట్ర ఆర్థిక, మంత్రి పయ్యావుల కేశవ్



పీఏబీఆర్ జలాశయం



మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

పెన్నఅహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో (పీఏబీఆర్) రా వాటర్ పంపింగ్ కోసం అత్యవసరంగా మోటారు మరమ్మతులకు, కొత్త మోటారు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3.50 కోట్లు మంజూరు చేసిందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. గురువారం ఈ మేరకు పౌరసంబంధాల శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ పీఏబీఆర్‌లో రా వాటర్ పంపింగ్ కోసం రెండు మోటార్లు ఉండగా ఒక మోటారు పూర్తిగా చెడిపోగా ఒక మోటారుతోనే పంపింగ్ జరుగుతుండగా ఈ నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ మేరకు పీఆర్,ఆర్‌శాఖ ద్వారా ఎన్ఎస్ఆర్‌డబ్ల్యూఎస్‌పీ (నీలకంఠాపురం శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకం) కింద ప్రత్యేక మరమ్మతుల కింద 3.50 కోట్లను మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. తాగునీరు, సాగునీరు అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందులో భాగంగానే పీఏబీఆర్‌లో రా వాటర్ పంపింగ్ కోసం 3.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# లేపాక్షి మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

- పులమతి చెరువులో గంగపూజ చేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ



పులమతి చెరువులో గంగ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ

**లేపాక్షి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

లేపాక్షి మండల పరిధిలోని మానేపల్లి, గౌరిగానిపల్లి, కోడిపల్లి ప్రధాన రహదారి నుండి నాగేపల్లి, పి కొత్తపల్లి, రహదారుల నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మానేపల్లి నుండి గౌరిగానిపల్లికి 2.60 కోట్లతో చేపట్టిన రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే బాలయ్య భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం పులమతి గ్రామ చెరువులో ఎమ్మెల్యే బాలయ్య గంగపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిధిలోని చెరువులన్నింటినీ హంద్రీనీవా జలాలతో నింపడం జరుగుతుందన్నారు. రైతులు ఆ నీటిని పొదుపుగా పంటలకు వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని నాగేపల్లి, పి.కొత్తపల్లి, కోడిపల్లి ప్రధాన రహదారి వరకు 3.50 కోట్లతో ఏర్పాటు చేస్తున్న రహదారికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి శాశ్వత రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామస్తుడు ప్రశాంతంగా గ్రామాలకు చేరుకునే విధంగా రోడ్లను చక్కగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, వీరయ్య, బాలాజీ, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, నాగరాజు, మారుతిప్రసాద్, సిరివరం కిష్టప్ప, ఎంపిటిసిలు రామచంద్ర, గంగాధర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మలక్క, నాయకులు నాగరాజు, జయకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, ఈడిగ రమేష్, అరుణ, వీరశేఖర్, గంగిరెడ్డి, కొండూరు మాజీ సర్పంచు శివప్ప, సిద్దలింగప్ప, గోపిదేవరపల్లి అనిల్‌కుమార్, ఎన్‌బికె మూర్తి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




కొత్తపల్లి - నాగేపల్లి రోడ్డు నిర్మాణం పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

# ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలకు నారా లోకేష్ ఆత్మీయ విందు

- కుటుంబ సభ్యులతో హాజరైన ప్రజాప్రతినిధులు - మహిళలకు పట్టువస్త్రాలు పంపిణీ చేసిన నారా లోకేష్







**అనంతపురం, ఫిబ్రవరి 19, (ప్రభాతవార్త బ్యూరో)**

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బుధవారం రాత్రి యువ నేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఇచ్చిన ఆత్మీయ విందు కార్యక్రమంలో అనంతపురం , శ్రీ సత్యసాయి జిల్లా ఎమ్మెల్యేలు ,ఎంపీలు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం ఒక ఎత్తు అయితే వారితో సంతోషంగా మంత్రి నారా లోకేష్ సంతోషంగా గడిపి విందుకు హాజరైన మహిళలకు పట్టు వస్త్రాలు బహుకరించడం మరో విశేషం. ఉండవల్లి నివాసంలో మంత్రి నార లోకేష్ ఉమ్మడి అనంతపురం జిల్లా నేతలందరికీ స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల కుటుంబసభ్యులను పరిచయం చేసుకున్నారు. అనంతరం అందరితో సరదాగా

మిగతా 4లో..

## ఆర్‌డిటి నిలబెట్టుకునేందుకు కృషిచేస్తాం - ఎమ్మెల్యే అమిలినేని

**రాయలసీమ ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా**

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ముఖ్యమంత్రిని కలిసిన రాయలసీమ ఎమ్మెల్యే లు

అనంతపురం జిల్లా ప్రజలకు దశాబ్దాలుగా విస్తృత స్థాయిలో సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టిని ఆకర్షించారు. ఆర్డీటీ సంస్థకు సంబంధించి నీదిలితి (విదేశీ విరాళాల నియంత్రణ చట్టం) పునరుద్ధరణలో జరుగుతున్న తీవ్ర ఆలస్యం కారణంగా సంస్థ నిర్వహణ ఇబ్బందులకు గురవుతుండటాన్ని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి వివరించారు. గురువారం మధ్యాహ్నం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజులు కలిసి ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణలో జరుగుతున్న జాప్యం వల్ల ఆర్డీటీ సంస్థకు ఆర్థికంగా తీవ్ర ఒత్తిడి ఏర్పడిందని, దాంతో సంస్థ నిర్వహణ కోసం కొన్ని ఆస్తులను విక్రయించాల్సిన పరిస్థితి రావడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఆర్డీటీ సంస్థ ద్వారా విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, ఉపాధి వంటి అనేక రంగాల్లో లక్షలాది మంది పేదలకు మేలు జరుగుతోందని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి వివరించారు. అందు వల్ల కేంద్ర ప్రభుత్వంతో చర్చించి, ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని వారు స్పష్టంగా విన్నవించారు. ముఖ్యమంత్రి త్వరలో ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో, ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ప్రజాప్రతినిధుల విజ్ఞప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ఆర్డీటీ సంస్థకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ అంశాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినట్లు ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తన ఢిల్లీ పర్యటనలో కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మరోసారి చర్చించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని సీఎం భరోసా కల్పించారు. ఈ సమావేశం అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ "రాయలసీమ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమమే మా లక్ష్యం. ప్రజలకు సేవలందిస్తున్న ఆర్డీటీ వంటి సంస్థలు నిలబడేలా ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తాం" అని స్పష్టం చేశారు.

## మూడు సంక్షేమ శాఖలపై కలెక్టర్ సమీక్ష

శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:



కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్

జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మూడు సంక్షేమ శాఖల అధికారులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో గురువారం వర్చువల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. హాస్టళ్లలో మెనూ అమలు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, వార్డెన్లు-ప్రిన్సిపాళ్ల పనితీరుపై సమగ్రంగా చర్చించారు. మెనూ అమలులో ఎలాంటి లోపాలు ఉండకూడదని, వార్డెన్లు ప్రతిరోజూ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారు. తాగునీటి విషయంలో రాజీ పడకుండా తాత్కాలికంగా శుభ్రమైన నీరు అందించాలనీ, త్వరలో సిఎస్ఆర్ నిధులతో వాటర్ ప్యూరిఫైయర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. 10వ తరగతి పరీక్షల దృష్ట్యా ట్యూటర్లు లేని చోట వెంటనే నియామకం చేపట్టాలని, స్టడీ అవర్స్‌ను క్రమబద్ధంగా నిర్వహించి శాతం ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, హెల్త్ చెకప్‌లు, బాలికల హాస్టళ్ల భద్రతపై ప్రత్యేక నిఘా ఉంచాలని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం సహించబోమని, లోపాలు గుర్తిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారులు, గురుకుల కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీ రాములు



గృహప్రవేశం కార్యక్రమం దృశ్యం

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుండి గానిపల్లి గ్రామమునందు ఐటిడిపి అధ్యక్షుడు బజ్జన్నగౌడ ఆహ్వానం మేరకు గుండిగానిపల్లి గ్రామ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వట్టెప్పగారి శివకుమార్ నిర్మలా నూతన గృహప్రవేశ కార్యక్రమం నకు మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు పాల్గొని కుటుంబ సభ్యుల్ని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కురుగౌడ బ్రహ్మసముద్రం మండల ప్రధాన కార్యదర్శి బీమప్ప, గుండిగానిపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామచంద్రప్ప, వెంకటేశులు, శివలింగప్ప, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికల సాధనకై జీపు యాత్రను జయప్రదం చేయండి

**కరపత్రికలను విడుదల చేసిన ఎస్సిఎస్టిసంఘాల జెఏసి సభ్యులు**

శెట్టూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

స్వాతంత్రం సిద్ధించి78 సంవత్సరాలు అవుతున్న మనిషి చనిపోతే పూడ్చడానికి కాసింత జాగా, అక్కడికి వెళ్ళటానికి దారి కల్పించలేని గుడ్డి ప్రభుత్వాలు నేడు రాజ్యాన్ని ఏలుతున్నాయి. స్వతంత్ర భారత దేశంలో దళితులకు స్మశానం కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. స్మశాన వాటికల కరువు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిసాధనకై సామాజిక ఉద్యమ నేత సాకే హరి 2026మార్చి5వ తేదీ నుంచి మార్చి16వ తేదీ వరకు చేపట్టనున్న స్మశాన వాటిక సాధన యాత్రను జయప్రదం చేయాలని ఎస్సి ఎస్టిసంఘాల జెఏసి నాయకులు చెలిమప్ప కోరారు. ఈ సందర్భంగా స్మశాన సాధన యాత్రకు సంభందించిన కరపత్రాలను స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం విడుదల చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్యాణదుర్గం నియోజకవర్గం లో ప్రతి మండలంలోని దళితులకు స్మశాన వాటికలను ఏర్పాటు చేసేందుకు ఈ యాత్రను ప్రారంభించడం జరిగిందని ఎంతోమంది దళితులు చనిపోతే శవాన్ని పాతి పెట్టడానికి కూడా స్థలాలు లేకుండా ఎక్కడ పాతి పెట్టాలో తెలియక దళితులు సతమతమవుతున్నారు ఈ నేపథ్యంలో ప్రతి గ్రామంలోనూ స్మశాన వాటిక లను గుర్తించి వాటికి ప్రహరీ గోడలు కూడా నిర్మించి దళితులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేసేటట్లు అధికారులపై ఒత్తిడి తీసుకొని రావడానికి ఈ యొక్క యాత్రను కొనసాగించడం జరిగిందని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల దళిత నాయకులు పాల్గొన్నారు.

## మార్క్‌ఫెడ్ ద్వారా త్వరలో పప్పుశెనగ కొనగోలు కేంద్రాలు

**-క్వింటాల్ పప్పుశెనగకు రూ.5,875గా మద్దతు ధర నిర్ణయం**

**-ఉరవకొండ డివిజన్‌లో 20,685 హెక్టార్లలో పప్పుశెనగ సాగు**

**-వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ**



విలేఖరులతో మాట్లాడుతున్న ఎస్.సత్యనారాయణ

ఉరవకొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మార్క్‌ఫెడ్ ద్వారా త్వరలో మండల కేంద్రాల్లో పప్పుశెనగ కొనగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ప్రభుత్వం పప్పుశెనగ క్వింటాల్‌కు రూ.5,875 మద్దతు ధర ప్రకటించిందన్నారు. ఇ-పంట నమోదు చేసుకున్న రైతుల నుంచి మాత్రమే పంటను కొనగోలు చేయడం జరుగుతుందన్నారు. గింజల్లో తేమశాతం 14 ఉండాలని, రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతా పుస్తకం తప్పనిసరిగా కొనగోలు కేంద్రాలకు తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. పప్పుశెనగ పంట పండించిన రైతులు తమ పేర్లను రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఉరవకొండ వ్యవసాయశాఖ డివిజన్‌లో రబీలో పప్పుశెనగ సాధారణ సాగు విస్తీర్ణం 25,328 హెక్టార్లుకాగా 20,685 హెక్టార్లలో పప్పుశెనగ సాగైందన్నారు. ఇందులో ఉరవకొండ మండలంలో 9,538 హెక్టార్ల సాధారణ సాగు విస్తీర్ణానికిగాను 10,400 హెక్టార్లలో, విడపనకల్లు మండలంలో 7,812 హెక్టార్ల సాధారణ సాగు విస్తీర్ణానికిగాను 5,333 హెక్టార్లలో, వజ్రకరూరు మండలంలో 7,867 హెక్టార్ల సాధారణ సాగు విస్తీర్ణానికిగాను 4,652 హెక్టార్లలో, గుంతకల్లు మండలంలో 111 హెక్టార్ల సాధారణ సాగు విస్తీర్ణానికిగాను 300 హెక్టార్లలో పప్పుశెనగ పంట సాగైందని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ వివరించారు.

## గొర్రెల గూడుకు నిప్పు..13 గొర్రె పిల్లలు మృతి

రామగిరి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



గొర్రెల గూడుకు నిప్పంటిచిన దృశ్యం

మండల కేంద్రమైన రామగిరికి చెందిన బోయ ముత్యాలప్ప గొర్రెల పిల్లలు ఉంచి గూడుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో 13గొర్రెపిల్లలు మృతి చెందగా మరో రెండు పిల్లలు కూడా చావుబతుకుల మధ్య ఉన్నాయి. గురువారం మధ్యాహ్న సమయంలో గ్రామ చివరన అక్కమ్మగార్ల గుడి సమీపంలో ఉన్న గొర్రెల దొడ్డిలో గొర్రెపిల్లలను మూసి ఉంచగా ఎవరు లేని సమయంలో ఆ గూడుపై పెట్రోల్ చల్లి నిప్పు పెట్టినట్లు స్థానికులు తెలిపారు. ముత్యాలప్ప ఎవరితోనూ ఏమి మాట్లాడే వారు కాదని తన పనితాను చేసుకుని వెళ్లేవాడని గ్రామస్తులు తెలిపారు. దాదాపు రూ.30వేలకు పైగా నష్టం వాటిల్లింది. దీనిపై రామగిరి పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు బాధితుడు తెలిపారు.

## మద్యం విషయంలో భార్యభర్తల మధ్య గొడవ

### ఉరి వేసుకొని భర్త ఆత్మహత్య

బత్తలపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మృతి చెందిన భువిరాజ్

భార్యభర్తలు ఇరువురూ అన్యోన్యంగా కాపురం చేసుకుంటుండగా భర్త మద్యం సేవించి వస్తుండడంతో. ఇరువురూ మధ్య గొడవలకు దారి తీసింది. ఈ గొడవల్లో భర్త ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గంటాపురం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. బెంగుళూరుకు చెందిన సాకే భువిరాజ్ (32) మండలంలోని గంటాపురం గ్రామానికి చెందిన వెన్నెలతో వివాహం జరిగింది. గత ఎనిమిదేళ్లుగా గంటాపురం గ్రామంలోనే నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు సంతానం. భువిరాజ్ బేల్దారి పనులు చేసుకుంటూ, వెన్నెల రైతు పనులకు వెలుతూ జీవనం సాగిస్తున్నారు. అయితే భువిరాజ్ మద్యం సేవించి వస్తుండడంతో భార్యభర్తల మధ్య గత మూడు రోజులు క్రితం గొడవపడ్డారు. ఈ నేపథ్యం లో వెన్నెల చిన్నమామ ఇంట్లో ఉంటోంది. ఇంటికి రమ్మని భువిరాజ్ తన భార్యను బ్రతిమాలినా రాకపోవడంతో బుధవారం అర్థరాత్రి సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం ఇంటి తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో ఉరి వేసుకొని విగతజీవిగా వేలాడుతూ కనపించాడు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తన సిబ్బందితో గ్రామానికి చేరుకుని వివరాలు ఆరా తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆశాలకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్



డిఎంహెచ్‌ఓకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

జిల్లాలో ఆశా కార్యకర్తలకు 2025 అక్టోబర్, నవంబర్, డిసెంబర్ మరియు 2026 జనవరి నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వ్యక్తిగత అర్జీలు సమర్పించారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి.కె. రాధమ్మ, ప్రధాన కార్యదర్శి ఎన్. సౌభాగ్య, కోశాధికారి పి. రమాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంజినమ్మ, ముంతాజ్, మహాలక్ష్మి, సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు, కోశాధికారి లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షుడు బి. సాంబశివ, పైపల్లి గంగాధర్, అంకె ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సాకె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలకు ప్రభుత్వం అందించే గౌరవ వేతనం తక్కువగా ఉండగా, నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉండటం వల్ల కుటుంబ పోషణ కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ జీతాలు ఎప్పటిలోగా చెల్లిస్తారో స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ధర్నా విరమించబోమని తెలిపారు. తరువాత పుట్టపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సువర్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఫైరోజ్ బేగం యూనియన్ నాయకులతో చర్చలు జరిపి, పెండింగ్ జీతాల విషయాన్ని కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మార్చి నెలలో చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారుల హామీ మేరకు ధర్నా విరమించారు. మార్చి నెలలో జీతాలు చెల్లించని పక్షంలో జిల్లాలోని ఆశా కార్యకర్తలంతా సమ్మెకు దిగుతారని యూనియన్ నేతలు హెచ్చరించారు.

## పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలి

**మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్**

పరిగి ఫిబ్రవరి 19(ప్రభాత వార్త):



వైసీపీ నాయకులు కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి

సత్యసాయిజిల్లా పరిగి మండలంలో లో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ వైసీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్ కార్యాచరణ విధి విధానాలు చర్చించి, గ్రామ పంచాయతిస్థాయి కమిటీ లను బలోపేతం చేసి పార్టీ కార్యకలాపాలను చురుకుగా నిర్వహించాలని ఆమె సూచించారు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ కి పూర్వ వైభవం తీసుకు రావడానికి ప్రతిఒక్కరు కష్టపడాలని తెలియపరిచారు

## విధి నిర్వహణలో అలసత్వం వద్దు... సేవలు వేగవంతం చేయండి

**- గోరంట్ల కార్యాలయం సిబ్బంది కొరతను గుర్తించి...తక్షణమే సిబ్బంది కేటాయింపుకు ఆదేశాలు**

**- గోరంట్ల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

గోరంట్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

గోరంట్ల తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం అధికార వర్గాల్లో చర్చనీయాంశమైంది. ముందస్తు సమాచారం లేకుండా జరిగిన ఈ సందర్శనలో కార్యాలయ పనితీరు, ప్రజా అమలు విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ పిజిఆర్ఎస్, ఆర్ఓఆర్, జనన ధృవీకరణ పత్రాలు, మరణ ధృవీకరణ పత్రాలు, హాజరు రిజిస్టర్లు, పెండింగ్ ఫైళ్ల వివరాలు, రెవెన్యూ క్లినిక్, రెవెన్యూ సంబంధిత అభ్యర్థనల పరిష్కార స్థితిని సమీక్షించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఫిర్యాదులు తెలుసుకున్నారు. సేవలు ఆలస్యం కాకుండా సమయపాలన పాటించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని విభాగాల్లో ఫైళ్ల పెండింగ్ ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన కలెక్టర్ వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా మరియు వేగవంతంగా సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాల్లో గాని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో గానీ ఎవరైనా అనధికారిక వ్యక్తులు ఉంటే తగు చర్యలు తోసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నట్లు గుర్తించిన కలెక్టర్ ఆ లోటును తీర్చేందుకు తక్షణమే అవసరమైన సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీతో సిబ్బంది అప్రమత్తమై కార్యాలయ పనితీరులో మరింత క్రమశిక్షణ పాటించాల్సిన అవసరాన్ని గుర్తించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల తహశీల్దార్ మధునాయక్, విఆర్ఒలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ చైర్మన్ రామానందన్‌ను ఘనంగా సత్కరించిన గౌడ కులస్తులు

లేపాక్షి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ఆలయ చైర్మన్ రామానందన్‌ను సత్కరిస్తున్న గౌడ కులస్తులు

మహాశివరాత్రి ఉత్సవాలను లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్ ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా లేపాక్షి గౌడ కులస్తులు వీరభద్రస్వామి ఆలయ చైర్మన్ కరణం రామానందన్‌ను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కంటే ఈ ఏడాది ఉత్సవాలు ఘనంగా జరిగాయన్నారు. చైర్మన్ రామానందన్ ఉత్సవాల నిర్వహణలో ప్రత్యేక చొరవ చూపారన్నారు. దీంతో చైర్మన్‌ను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌గౌడ్, జనసేన మండల అధ్యక్షుడు బాలాజీగౌడ్, గనిబిపల్లి శివశంకర్‌గౌడ్, సాయికుమార్‌గౌడ్, ఈడిగ సాయికృష్ణ, విశ్వనాథ్‌గౌడ్, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

## లేపాక్షిలో అనుమతులు లేకుండా ఎగ్జిబిషన్ నిర్వహణ

లేపాక్షి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ఏర్పాటు చేసిన జెయింట్‌వీల్,

మండల కేంద్రమైన లేపాక్షిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్ నిర్వహించాలంటే పంచాయతీ అనుమతి తీసుకోవాలి. పంచాయతీకి నిర్వాహకులు లిఖిత పూర్వకంగా దరఖాస్తు అందజేయాలి అప్పుడు పంచాయితీ ఎగ్జిబిషన్ నిర్వహించే స్థలం, తేదీలు పంచాయతీ నుండి అనుమతులు పొందాలి. అందుకు అవసరమైన వివిధ రకాల చార్జీలను ఎగ్జిబిషన్ నిర్వాహకులు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఎలాంటి చార్జీలను చెల్లించకుండా అనధికారికంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా జన సామర్థ్యం అధికంగా ఉండే ప్రదేశాల్లో పోలీసుల అనుమతులు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. విద్యుత్ ప్రైవేట్ వ్యక్తుల నుండి తీసుకున్నారా, లేక విద్యుత్ శాఖ అనుమతితో ప్రధాన లైన్ నుండి తీసుకున్నారా, అనే విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులు తేల్చాల్సి ఉంది. అదేవిధంగా జెయింట్‌వీల్, రంగులరాట్నం చాలా హైట్ కలిగి ఉన్నాయని వాటికోసం అగ్నిమాపక శాఖ నుండి ఎలాంటి అనుమతులు తీసుకున్నారా లేదా అన్న విషయాన్ని ఫైర్ అధికారులు తేల్చాల్సి ఉంది. అయితే ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఎగ్జిబిషన్ నిర్వహించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు ఎగ్జిబిషన్ నిర్వాహకులతో లాలూచీపడి ఉంటారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఎగ్జిబిషన్ నిర్వాహకులకు ఎలాంటి అనుమతులు ఉన్నాయో వెంటనే చెప్పాలని సంబంధిత అధికారులను పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ఉనికిని కాపాడుకోవడానికే రైతులపై కపటప్రేమ..!

**-పప్పుశెనగకు మద్దతు ధర ప్రకటించి రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యాయి -విలేఖరుల సమావేశంలో వైఎస్సార్‌సీపీపై మండిపడిన టీడీపీ నాయకులు**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

ఉరవకొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడానికి రైతులపై కపటప్రేమ ప్రదర్శిస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, ఏఎంసీ ఛైర్మెన్ నరిశేటి విజయభాస్కర్, ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద, పార్టీ పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మండల కార్యదర్శి మోపిడి గోవిందు, సీనియర్ నాయకులు యర్రగుంట్ల వెంకటేష్, యేళ్ళ తిమ్మప్ప తదితరులు వాపోయారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడూ అండగా ఉంటూ వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తోందన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో ప్రభుత్వం ఇదివరకే పప్పుశెనగకు క్వింటాల్ 5,875 రూపాయలు మద్దతుధర ప్రకటించి మార్క్‌ఫెడ్ ద్వారా పంట కొనగోళ్లకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ప్రారంభించిందని తెలుసుకొని వైఎస్సార్‌సీపీ నాయకులు ఏడీఏ కార్యాలయం ముందు ధర్నా పేరుతో నాటకాలు చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు పండించిన వరి, మొక్కజొన్న, కందులు ఇతరత్రా పంటలకు మద్దతు ధర ప్రకటించి కొనగోలు చేస్తోందన్నారు. 40వేల క్వింటాళ్ళు కందులు కొనగోలు చేసి కేవలం వారం రోజుల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిందన్నారు. గతంలో ఎప్పుడూ ఇంత పెద్దఎత్తున రైతుల నుండి పంటల కొనగోళ్ళు జరుగలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రైతులు నిర్లక్ష్యానికి గురయ్యారని వాపోయారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వార్షిక బడ్జెట్‌లో కేటాయింపులు చేసిందని ఈ విషయాన్ని మర్చిపోరాదన్నారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మార్చబోతోందని ఇందుకోసం సామూహిక బిందు, తుంపర సేద్యాలను పెద్దఎత్తున ప్రారంభించబోతున్నారన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ సభ్యులు ఎం.వరప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్, మాజీ ఎంపీటీసీ బి.సుంకన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు కె.ఖలంధర్, సుభాష్‌చంద్రబోస్, గుర్రం నరేష్, శంకర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గౌరవానికి ప్రతీకగా శివాజి జయంతి ఉత్సవాలు



శోభాయాత్ర నిర్వహిస్తున్న బీజేపీనాయకులు,ఆర్ఎస్ఎస్, వీహెచ్ పీ నాయకులు



ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలో గురువారం సాయంత్రం చత్రపతి శివాజీ మహారాజ్ 399వ జయంతి సందర్భంగా సత్యన్న సేన ఆధ్వర్యంలో మహాశోభాయాత్రను నిర్వహించారు. ఈ మహాశోభయాత్ర పట్టణంలోని చౌడమ్మగుడి నుంచి గాంధీనగర్ ఎన్టీఆర్, కళాజ్యోతి సర్కిల్ మీదుగా అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహం వరకు సాగింది. ఈ శోభాయాత్రలో యువత, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు. ముఖ్యఅతిదులుగా నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు, ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచార ప్రముఖ వివేకానంద, వీహెచ్ పీ విబాగ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ...శివాజీ భారతదేశంలో అపూర్వమైన యోధుడు. ధర్మపరిరక్షకుడు, ప్రజానాయకుడన్నారు. చిన్న వయస్సులోనే స్వరాజ్యస్థాపన లక్ష్యంగా పెట్టుకుని అనేక కోటలను స్వాధీనం చేసుకుని శక్తివంతమైన సామ్రాజ్యానికి పునాది పూసినమహానుబావుడు అని వివరించారు. శివాజీ నిర్మించిన కోటలు కేవలం రక్షణ కోటలు మాత్రమే కాకుండా స్వాతంత్రసంకల్పానికి ప్రతీకలన్నారు. విదేశీపాలన నుంచి దేశాన్ని రక్షించాలనే లక్ష్యంతోపోరాడి అనేక యుద్ధవిధానంతో శత్రువులపై ఆకస్మిక దాడులు చేసి విజయ సాదించిన యుద్దనిపుడన్నారు. ఈ యాత్రలో ఓబులేసు, గొట్లురు చంద్ర,పోతుకుంట రాజు, కృష్ణాపురం జమీర్ అహ్మద్, పామిశెట్టి శివశంకర్, శ్యామరావు, పోతులనాగేపల్లి లక్ష్మీనారాయణ,సోమ్లా నాయక్, టిప్పు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు

## ఆస్తి పన్ను వసూళ్లపై అధికారులు స్పెషల్ డ్రైవ్

గుంతకల్లు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



పన్ను వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు

ఆస్తి పన్ను వసూళ్లపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. గురువారం ధర్మవరం గేట్, గాంధీ చౌక్, పకీరప్ప కాలనీ, సంజీవ్‌నగర్ తదితర ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 3 లక్షలు వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.లక్ష్మీదేవి, రెవెన్యూ ఆఫీసర్ జయరామ్, ఆర్ఐలు ఎర్రిస్వామి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

గుత్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



హైందవ ఐక్య సంఘం ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలో గురువారం హైందవ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్, ఆర్ఎస్ఎస్ కమిటీ ప్రచారకర్త నరేష్ తదితరులు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతిఒక్కరూశివాజీ స్ఫూర్తితో మెలగాలన్నారు. ఆయన మహిళలసంరక్షణకోసం ఎంతగానో పాటుపడ్డారన్నారు. శివాజీ గొప్పపోరాటయోధుడనికొనియాడారు. అనంతరం ఆర్అండ్ బి అతిథి గృహం నుండి గాంధీచౌక్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్, రాజీవ్ సర్కిల్ మీదుగా ర్యాలీ, శోభయాత్ర నిర్వహించారు. అనంతరం శ్రీసాధన హైస్కూల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, వెంకప్ప, తిమ్మారెడ్డి, మహేష్, సాధన స్కూల్ కరస్పాండెంట్ కృష్ణయ్య, రమణ, రవి, మాకం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

03ATP19_03ATP19.qxd 19-02-2026 PM 11:44 Page 1



## గరీబ్ కదర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షకీల్ సఫీ చేతుల మీదుగా రంజాన్ తోఫా పంపిణీ




రంజాన్‌తోఫాను పంపిణీ చేస్తున్న షకీల్ షఫి

అనంతపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణం స్థానిక ఆజాద్ నగర్‌లో గరీబ్ కదర్ద్ ట్రస్ట్ ఆధ్వర్య ంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం కుటుం బాలకు "రంజాన్ తోఫా" పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు హాజీ జిలాన్ భాష నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు అల్హాజ్ కె.యం.షకీల్ షఫీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. షకీల్ సఫీ గారి చేతుల మీదుగా దాదాపు 80 నిరుపేద కుటుం బాలకు పవిత్ర పండుగ కానుకగా నిత్యావసర వస్తువులతో కూడిన రంజాన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా షకీల్‌షఫీ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో దానధర్మాలు చేయడం ఎంతో పుణ్యకార్యమని, సమాజం లోని పేదవారికి అండగా నిలవడంలో గరీబ్ కదర్ద్ ట్రస్ట్ ముందుండటం సంతోషదాయకమని పేర్కొన్నారు. హాజీ జిలాన్ భాష గారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాది రిగానే ఈసారి కూడా అర్హులైన పేదలకు పండుగ సంతోషాన్ని పంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో డాన్ సాదిక్, షేక్ నూర్ బాబా, ట్రస్ట్ సభ్యులు అబ్దుల్, సాదిక్, జిలాన్, ఆజాద్ నగర్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



: వైద్య పరీక్షలు చేస్తున్న ఏఎన్ఎంలు

రాప్తాడు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రాప్తాడు మండల కేంద్రంలోని పంగల్ రోడ్‌లో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటి) సమ్మిళిత ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించామని వికలాంగుల విభాగం డైరెక్టర్ మహమ్మద్ రఫిక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్డిటి సమ్మిళిత ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులు అనాధలకు పౌష్టికమైన ఆహారాన్ని అందిస్తూ ప్రత్యేక సంరక్షణలో విద్యాభ్యాసాన్ని నేర్పిస్తున్నామన్నారు. ప్రతి 6 నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయిస్తూ వాళ్ల యోగక్షేమాలను ఆర్డిటి సంస్థ సమర్థవంతంగా చూసుకుంటోంది అని తెలిపారు. కౌమార దశలో పిల్లల ఎదుగుదల ఆరోగ్యం చాలా అవసరం ఉన్న ఉద్దేశంతో పిల్లల యొక్క ఎత్తు బరువు, హిమోగ్లోబిన్ చెకప్‌లు చేయించాము. అవసరమైన విద్యార్థులకు వైద్య సిబ్బంది మందులను అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మళిత ఉన్నత పాఠశాల మేనేజర్ హనుమంతు ప్రిన్సిపల్ ఎర్రిస్వామి హెల్త్ ఆర్గనైజర్ యశోద ఏఎన్ఎం లక్ష్మి వార్డెన్లు నాగవేణి పద్మజ లక్ష్మి టీచర్లు హేమలత లక్ష్మీదేవి సుధామని హరి ఆశలు గాయత్రి లక్ష్మి నరసమ్మ చిల్డ్రన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు ఐడిని తప్పని సరిగా నమోదు చేసుకోవాలి



నమోదు చేసిన పంటలను సూపర్ చెక్ యాఫ్‌ద్వారా తనిఖీ చేస్తున్న అల్తాఫ్‌అలీఖాన్

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రైతులు ఐడిని తప్పనిసరిగా నమోదు చేసుకుంటేనే 20వ విడుత పీఎం కిసాన్ నిధులు వర్తిస్తాయని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు అల్లాఫ్ అలీ ఖాన్ అన్నారు. బుక్కరాయసముద్రం మండలంలో రబి సీజన్‌లో సాగుచేసిన పంటలను ఈ పంట ద్వారా రైతు సేవాకేంద్రం ఇన్‌చార్జులు నమోదు చేసిన పంటలను మండలంలోని పొడరాళ్ళ, రోటరీపురం, కెకె అగ్రహారం గ్రామాల్లో గురువారం సూపర్‌చెక్‌యాప్ ద్వారా తణిఖీచేసి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ భూమి ఉన్న ప్రతి రైతుకు విశిష్ట సంఖ్యను కేంద్రప్రభుత్వం ఇస్తారు. మండలంలో ఇంకా 1860 మంది రైతులు ఐడి నమోదు చేసుకోలేదు వారు వెంటనే నమోదు చేసుకోవాలి. నమోదు చేసుకోవడానికి ఈ నెల 28వ తేది ఆఖరు, అద్దెకు కిసాన్ డ్రోన్‌ల కొరకు రైతు సేవ కేంద్ర ఇంచార్జిలను కలసి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, రైతుసేవాకేంద్రం ఇంచార్జిలు గుల్ఫాఅరెషా, చౌడేశ్వరి, మధు, నవ్య, రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన మాజీ మంత్రి



వైసీపీ నాయకుడు మల్లారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి శైలజనాథ్

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిధిలోని బొమ్మలాటపల్లి గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు మైలవరం మల్లారెడ్డి గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను గురువారం మాజీమంత్రి, శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ గ్రామానికి వెళ్లి మల్లారెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జరిగింది.

## లేగ దూడల పై రైతులకు అవగాహన..జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ప్రేమ్‌చంద్



లేగదూడల ప్రదర్శన శిబిరంలో పాల్గొన్న అధికారులు

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

లేగ దూడల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్ర తలు గురించి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గురువారం బుక్క రాయ సముద్రం మండలంలోని నీలారెడ్డి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రేడెడ్ ముర్ర, సంకర జాతి, దేశ వాళీ, జాతులకు చెందిన 66 దూడలు పాల్గొనటం జరిగింది. అనంతరం ఈఓ డాక్టర్ వెంకటేష్ మాట్లడుతూ లింగనిర్ధారిత వీర్యంతో వీర్యదానం చేయి ంచటం వలన జరిగే లాభాల గురించి వివరించారు. డీడీ డాక్టర్ రమేష్‌రెడ్డి మాట్లడుతూ చూడి పశువులమీద వాటి పోషణ మీద తీసుకోవాల్సిన జాగ్రతలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. మేలు జాతి దూడలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు, కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరికి ప్రోత్సా హక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సహాయసంచాలకులు డాక్టర్ రత్నకుమార్, మండల పశు వైద్యాదికారి డాక్టర్ గోవిందురాజులు, డాక్టర్ శ్రీకాంత్, ఉప సర్పంచు శ్రీనివాసురెడ్డి, సిబ్బంది భానుప్రకాష్, పశువైద్య సహాయకులు, గోపాలమిత్రలు, గ్రామ రైతులు తదితిరులు పాల్గొన్నారు.

## ఫారం 2 అక్రమం: 6 మంది సిబ్బందిపై కేసు.



బళ్లారి మున్సిపల్ కార్పొరేషన్ దృశ్యం.

బళ్లారి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

బళ్ళారి మున్సిపల్ కార్పొరేషనలో ఫారం2 ఇవ్వ డానికి రూ.32 లక్షలు నగదు తీసుకున్నారనే ఆరోప ణ లపై ఆరుగురు సిబ్బందిపై కేసు నమోదు చేశారు. ఆ స్తి యజమాని ఎ. ప్రభావతి ఫిర్యాదు మేరకు బ్రూస్ పేటె పోలీస్ స్టేషన్లో తీవిళీ 318(4), 336(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేస్ వర్కర్ శ్రీకాంత్ సహా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మనోహర్, నరేష్ కుమార్, ఏఆర్ఓ వెంకటేష్, రెవెన్యూ అధికారి లక్ష్మీనారాయణ, కంప్యూటర్ ఆపరేటర్ స్నేహపై కేసు నమోదైం ది. అక్రమంగా నగదు ఇచ్చిన ప్రభావతిపైనా కేసు నమోదు చేసే అవకాశం ఉంది.

# ధైర్యసాహసాలకు నిలువెత్తు నిదర్శనం ఛత్రపతి శివాజీ

## - హిందూ మహిళల రక్షణకు విశేష కృషి
## - పామిడిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతోత్సవాలు



ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం



,ఛత్రపతి శివాజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం.

పామిడి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

స్త్రీల గౌరవం, మత సహనం, ధైర్యసాహసాలకు నిలువెత్తు నిదర్శనం ఛత్రపతి శివాజీ అని భావసార క్షత్రీయులు పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ 386వ జయంతోత్సవాలను పురస్కరించుకుని భావ సార క్షత్రీయులు గురువారం ఆయన చిత్రపటాన్ని పట్టణంలోని పురవీ ధుల్లో ఊరేగిస్తూ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. మరాఠా సామ్రా జ్య స్థాపకుడు భారతదేశంలో హిందవీ స్వరాజ్యాన్ని నెలకొల్పిన వీరుడు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. గోమాత రక్షణ, హిందూ మహిళల రక్షణకు విశేష కృషి చేశాడని అన్నారు. హర హర మహాదేవ అం టూ యుద్ధరంగంలో విజృంభిస్తూ శత్రువులను అంతమొందించాడని తెలి పారు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తన తల్లి వద్దనే నేర్చుకున్నాడని తెలియజేస్తూ తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యాయనం చేస్తూ యుద్ధ తంత్రాలలో నిష్టాతుడై సకల విద్యలు తెలుసుకుని మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా వ్యూహాలకు పదును పెట్టారని వివరించారు. ఛత్రపతి శివాజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో భావసార క్షత్రీయుడు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అందాలంటే రైతు విశిష్ఠ సంఖ్య నమోదు చేసుకోవాలి

## - ఏఓ పి.విజయ జ్యోతికుమార్



రైతు విశిష్ఠ సంఖ్యపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి

ఆత్మకూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సులభంగా పథకాలు అందించేందుకు రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ విశిష్ఠ గుర్తింపు సంఖ్య తప్పనిసరి కానుందని, ఇందుకోసం సాగుభూములు ఉన్న ప్రతి రైతు పట్టాదారు పాసు పుస్తకాల ఆధారంగా రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి విజయ జ్యోతికుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని ముట్టాల గ్రామంలో వ్యవసాయాధికారి రైతు సేవా కేంద్రంలో రైతులకు ప్రభుత్వం అమలు పరుస్తూన్న రైతు విశిష్ఠ సంఖ్యపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి రైతుకు అందాలంటే ప్రభుత్వం అమలుపరుస్తున్న రైతు విశిష్ఠ సంఖ్యను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని రైతులకు తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ఎరువుల రాయితీ, పెట్టుబడి సాయం, పంటభీమా, సాగుచేసిన పంట విక్రయాలకు ఈ సంఖ్య తప్పనిసరిగా ఉండాలని తెలియజేశారు. రైతు విశిష్ఠ సంఖ్యను నమోదు చేసుకోవాల ంటే పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్‌కు అనుసం ధానమైన మొబైల్ నెంబర్‌ను తీసుకొని వెళ్లి రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకో వాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని రైతు సోదరులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు అక్కమ్మ, రాము, రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రసన్న లక్ష్మి, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వ్యవస్థను బలిపశువు చేయకండి

## - ఎపి ఎస్‌జడిజిఎస్ఈఏ జిల్లా అధ్యక్షులు జయరాం ఆవేదన



జయరాం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రాష్ట్రంలోని గ్రంథాలయ వ్యవస్థ ప్రస్తుతం వినాశనం అంచున ఉందని ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జయరాం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల లేమి వల్ల గ్రంథాలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రంథాలయాల అభివృద్ధికి కేటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదని, అరకొర నిధులతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా గ్రంథాలయాలకు కొత్త పుస్తకాల కొనుగోలు ఊసే లేదని, దీనివల్ల పాఠకులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం దినపత్రికల బిల్లులు కూడా చెల్లించలేని స్థితికి వ్యవస్థ చేరుకుందన్నారు. అంతేకాకుండా మున్సిపాలిటీలు, పంచాయతీలు ప్రజల నుండి వసూలు చేసిన లైబ్రరీ సెస్‌ను చట్టప్రకారం గ్రంథాలయ సంస్థకు చెల్లించడం లేదు. ప్రభుత్వం వీటిపై తక్షణమే పర్యవేక్షణ చేపట్టి బకాయిలు వసూలు చేయాలనీ ప్రభుత్వానికి విన్నవించారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ అందక వృద్ధాప్యంలో ఇబ్బందులు పడుతున్నారు ప్రస్తు తం పనిచేస్తున్న వారికి కూడా సకాలంలో జీతాలు అందడం లేదు, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందనీ ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని బకాయి ఉన్న లైబ్రరీ సెస్‌ను, అదనపు బడ్జెట్‌ను విడు దల చేయాలని, కొత్త పుస్తకాల కొనుగోలుకు నిధులు కేటా యించి గ్రంథాలయ వ్యవస్థను కా పాడాలని ఆయన ప్రభుత్వానికి విన్నవించారు.

# రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వలన మాకు తీరని అన్యాయం జరుగుతోంది



న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితులు

కూడేరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం చిలమకూరి ప్రమీలమ్మ తన భర్త చిలముకూరు లక్ష్మన్న రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసిన శోత్రియం భూములకు సంబంధించి సెటిల్‌మెంట్ పట్టా మంజూరు కొరకు డిప్యూటీ తహసీల్దార్ ఉదయ భాస్కర్‌ను కలిసి బాధితురాలు ప్రమీలమ్మ అనేకమార్లు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి రిపోర్టును పంపమని అధికారులను వేడుకున్నప్పటికీ ఇంతవరకు రిపోర్ట్ పంపకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారని తెలుపుతూ బ్రాహ్మణపల్లి రెవెన్యూ పొలం సోత్రియం భూమి సర్వేనెంబర్ 941లో పది ఎకరాల పొలం ప్రమీలమ్మ భర్త లక్ష్మన్న (లేట్) తండ్రి చిన్న రామప్ప (లేట్)కు చెందిన భూ మిని డాక్యుమెంట్ నెంబర్ 3525/1965 ప్రకారం రిజిస్ట్రేషన్ డాక్యు మెంట్ ద్వారా సంక్రమించి ఉన్నందున ఈ ఆస్తికి సంబంధించి సెటిల్మెంట్ పట్టా మంజూరు కొరకు పలుమార్లు అధికారులు చుట్టూ తిరుగుతున్నప్పటికీ రిపోర్ట్ పంపించకుండా కొంతమంది అధికారులు అడ్డుకుంటు న్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కూడేరు తహసిల్దార్‌తో మా ట్లాడి రిపోర్ట్ తెప్పించుకొని తనకు న్యా యం చేయాలని ఆమె వేడుకున్నారు. ఈ విషయమై గతంలో అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్, సిసిఎల్ ఏ విజయవాడ కార్యాలయం నుండి బాధి తురాలికి న్యాయం చేయాలని ఆదే శించినప్పటికీ న్యాయం జరగలేదన్నా రు. క్షేత్రస్థాయిలో విచారించి రెవెన్యూ అధికారులు గ్రౌండ్ రిపోర్టు పంపిం చకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని మీడియా ముందు వేడుకు న్నారు.

# గుమ్మేపల్లి అభివృద్ధికి నిధులు విడుదల చేయండి

## - రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వివరిస్తున్న డేగల కృష్ణమూర్తి

శింగనమల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండలపరిధిలోని గుమ్మేపల్లి గ్రామ పంచాయితీ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో శింగనమల ఎ మ్మెల్యే బండారు శ్రావణిశ్రీని రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏకుల నాగేపల్లి గ్రామానికి వెళ్లాలంటే కల్లుమడి, ఇల్లూరు మీదుగా 11 కిలోమీటర్లు దూరం ఉన్నందున, గుమ్మేపల్లి నుంచి ఏకుల నాగేపల్లికి లింకురోడ్డు మూడు కిలోమీటర్లు అందుబాటులో ఉన్నందున రోడ్డు మంజూరు చేయాలన్నారు.

ఏకుల నాగేపల్లిలో గత 35 సంవత్సరాల నుంచి డ్రైనేజీ సమస్య పరిష్కారం కాలేదని, కావున డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలని అలాగే కమ్యునిటీ హాల్, కల్లుమడి నుంచి గుమ్మేపల్లి మీదుగా పాపినే పల్లి వరకు దెబ్బతిన్న బిటి రోడ్డును మరమ్మత్తులు చేయాలన్నారు. ఏకుల నాగేపల్లి నుంచి ఇల్లూరు గ్రా మం వరకు గత తెలు గుదేశం ప్రభుత్వంలో అర్ధాంతరంగా బిటి రోడ్డు నిలి చిపోయిందని, తిరిగి ప్రారంభించలేదని, ఇప్ప టికైనా ప్రభుత్వం స్పందించి బిటిరోడ్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ స్పందించి అన్ని సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# రాప్తాడు నియోజవర్గంలో లక్ష ఎకరాల ఆయకట్టును స్థిరీకరించండి



( మొదటి పేజీ తరువాయి ) పడుతున్నారన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాప్తాడు పర్య టనకు వచ్చిన సమయంలో అన్ని ప్రాంతాలకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికే మా నియోజకవర్గంలో నీరు లేక చాలా ఎకారల భూమి బీడుగా ఉందన్నారు. అందుకే హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి ఉప కాలవలు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఇందుకు అధికారులు 1,03,362 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే విధంగా డీపీఆర్ తయారీకి నిధులు మంజూరు చేయాలని కోరారు. మొత్తం రూ.17.628కోట్లకు అంచనాలు సిద్ధం చేశారని.. వీటిని ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే చెన్నేకొత్తపల్లి మండలం పరిధిలోని కొన్ని గ్రామాలలో భూగర్భ జల మట్టం తీవ్రంగా తగ్గిపోయి సాగు, తాగునీటికి ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందన్నారు. మండలంలోని వెంకటంపల్లి, ఓబుళంపల్లి, ఒంటికొండ, చిన్న మొగలాయిపల్లి, పెద్ద మొగలాయిపల్లి, మేడాపురం, కనముక్కల గ్రామాల రైతులు, గ్రామస్తులు నీటి కోసం కష్టాలు పడుతున్నారన్నారు. కనుముక్కల ఎర్ర చెరువు, మేడాపురం ఎం.ఐ. ట్యాంకులకు నీటిని సరఫరా చేసి సాగునీటి సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరారు. దీని వలన చెరువుల కింద ఉన్న వందల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడటంతో పాటు పరిసర వ్యవసాయ బోర్‌వెల్లల్లో భూగర్భ జలమట్టం పెరుగుతుందన్నారు. అలాగే తాగునీరు, పశువుల అవసరాలు కూడా తీరుతాయన్నారు. వెంకటంపల్లి గ్రామ సమీపంలో హెచ్.ఎన్ .ఎస్.ఎస్ కాలువ నుంచి కనుముక్కల ఎర్ర చెరువు, మేడా పురం ఎం.ఐ. ట్యాంకుకు కాలువ తవ్వకం చేపట్టేందుకు రూ. 6.30 కోట్లు వ్యయం అవుతుందన్నారు. ఈ నిధులు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత ఈ రెండు అంశాల వినతి పత్రాలు ఇవ్వగా.. మంత్రి రామానాయుడు సానుకూలంగా స్పందించారు. అధికారుల ద్వారా నివేదికలు తీసుకుని.. నిధులు కచ్చితంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# సైబర్ నేరాలపై పోలీసులతో జెఎన్‌టియుఏ ఎంఓయు



గుంటూరు ఎస్‌పితో ఎంఓయు కుదుర్చుకుంటున్న జెఎన్‌టియు విసి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

సైబర్ నేరాల నియంత్రణలో విద్యార్థులను భాగస్వామ్యం చేసేందుకు జెఎన్‌టియుఏతో గుంటూరు జిల్లా మంగళగిరిలో పోలీసు యంత్రాంగం ఎ ంఓయు కుదుర్చుకుంది. డిజిపి కార్యాలయం జెఎన్‌టియుఏ మధ్య కుదు ర్చుకున్న ఒప్పందాలపై జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు మాట్లా డుతూ.. ఎంఓయు ద్వారా డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలను అరికట్టడం తోపాటు స్మార్ట్ పోలీసింగ్ కార్యాచరణ సామర్థ్యాన్ని విశ్లేషించుకునేందుకు దోహద పడుతుందన్నారు. డేటా ఆధారిత నేర విశ్లేషణ సాక్ష్యం ఆధారిత నిర్ణయాలను తీసుకోవడానికి విద్యార్థులకు సైబర్ సెక్యురిటీ శిక్షణను అందించేందుకు దోహద పడుతుందని ఆమె పేర్కొన్నారు. జెఎన్‌టియుఏలో ఎంటెక్, బిటెక్ చదువుతున్న విద్యార్థులకు ఈ శిక్షణ అందించడం జరుగుతుందని ఆయన పే ర్కొన్నారు. ఎంఓయు ఒప్పంద కార్యక్రమంలో వి సి సుదర్శన్‌తోపాటు రిజి స్ట్రార్ కృష్ణయ్య, ఓఎస్‌డి విసి దేవన్న, డిఎపి సత్యనారాయణ లతోపాటు ఐపిఎస్ సత్య యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న హిందూ పరిషత్ సభ్యులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఆత్మకూరులో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. గురువారం కన్యక పరమేశ్వరి ఆలయం వద్ద విశ్వహిందూ కమిటీ సభ్యులు ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని, తన శత్రు రాజ్య స్త్రీలను తన తోబుట్టువలుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరత ఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల హిందూ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వెసులుబాటు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రంజాన్ మాసం కాలంలో అనంతపురం జిల్లాలోని అన్ని ఉర్దూ మాధ్యమిక, ప్రాథమిక, ప్రాథమికోన్నత, హై స్కూల్‌లు ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించబడతాయి. ఈ సవరించిన పనివేళల్లో రంజాన్ మాసం కాలానికి మాత్రమే వర్తిస్తాయని డిఈఓ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట - మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్



ప్రహరీ గోడ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్

కదిరి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పద్దె పీట వేస్తోందని కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని నిజంవలి కాలనీలోని 13, 14, 15 వార్డులకు సంబంధించి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీగోడ నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ భూమి పూజ చేశారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కందికుంట ఆదేశాలతో రూ.10 లక్షల వ్యయంతో ప్రహరీగోడ నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహబూబ్‌బాషా, టిడిపి నాయకులు ఇలాహి, నౌషద్, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## .ప్రతి రైతు విశిష్ట సంఖ్య కలిగి ఉండాలి

### - మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్




శింగనమల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండల పరిధిలో పట్టాదారు పాసుబుక్కు కలిగిన ప్రతి రైతు వివిష్ట సంఖ్యను కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ, ఎరువుల కొనుగోలు తదితర ప్రభుత్వ సేవలు పొందడానికి 11 అంకెలుగల ఎపిఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 9,224 మంది రైతులు రిజిస్ట్రేషన్ పూర్తి చేయించుకున్నారని, ఇంకా 2,315 మంది పెండింగ్ జాబితాలో ఉన్నారని సంబంధిత రైతులు మీ గ్రామ రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సిబ్బందిని కలిసి ఈ నెల ఆఖరు 28వ తేదీలోగా రిజిస్ట్రేషన్‌పూర్తి చేయించుకోవాలన్నారు.

## వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఆలూరు సాంబశివారెడ్డి



శింగనమల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

తాడేపల్లిలోని వైఎస్‌ఆర్‌సిపి కేంద్ర కార్యాలయంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్ ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్‌ఆర్‌ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి అనంతపురం వైఎస్ ఆర్‌సిపి యువనేత ఆలూరు ఎరిస్వా మిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

## రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆహ్వానం మేరకు అనంతపురం జిల్లా కూటమి నాయకులతో కలిసి ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తన కుటుంబ సభ్యులు బండారు రవికుమార్, బండారు లీలావతి, బండారు సాయి, బండారు కిన్నెర శ్రీలతో కలిసి పాల్గొన్నారు.

**The Anantapur District Cooperative Central Bank Ltd.,**
Subash Road, Anantapur-515001 (Andhra Pradesh)
Toll free number:18004258076.
Email:adccbankatp@gmail.com.; ceo_atpr@apcob.org
WEB: anantapurdccb.bank.in

Ref: ADCCB/Premises/KLDG/2025-26 Date: 19-02-2026

**SHORT TENDER NOTICE**

**Name of the Work:**
Construction of New Branch Building in Sy. No. 351-3C2B1A, Kalyandurg Town, beside District Cooperative Marketing Society, Govt. Junior College Road, Kalyandurg, from qualified Class-I Contractors.
Sealed tenders are invited from eligible and qualified Class-I Contractors for the above work. The details are as follows:

1. **Total Estimated Cost:** Rs. 60,00,000/-
2. **Cost of Tender Application Fee:** Rs. 5,000/-
3. **EMD:** Rs. 1,25,000/- (by way of Demand Draft drawn in favour of the Chief Executive Officer, ADCC Bank Ltd.)
4. **Start Date and Time for Submission of Tenders::** 23-02-2026 10.00 AM
5. **Last Date and Time for Submission of Tenders:** 02-03-2026 4.00 PM
6. **Date and Time of Opening of Tenders will be intimated soon**

For detailed tender documents, rules, and other terms and conditions, please contact Premises section : 8977779217 (Chief Managaer Premises), ADCC Bank Ltd., Anantapur. For More details visit website anantapurdccb.bank.in avaliable from 21-02-2026

*Sd/- K. Surekha Rani, Chief Executive Officer (FAC)*

04ATP19_04ATP19.qxd 19-02-2026 PM 11:20 Page 1



# రూ. 8 కోట్లతో పట్టుగూళ్ల మార్కెట్ కు భూమిపూజ

## బాలయ్య విస్తృత పర్యటన - కార్యకర్త హోటల్లో టీ తాగిన ఎమ్మెల్యే

హిందూపురం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రెండు రోజుల పర్యటన నిమిత్తం హిందూపురం వచ్చిన స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ లోనే పట్టుగూళ్ల మార్కెట్ కు అతి పెద్ద మార్కెట్ హిందూపురంలో నూతన భవన నిర్మాణానికి బాలయ్య భూమి పూజ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్ప టికే నాలుగు కోట్ల రూపాయలు విడుదల చేయగా త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కూడా మరో 4 కోట్లు మంజూరు చేయను ంది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాలయ్య మాట్లాడుతూ తన తండ్రి నందమూరి తారక రామారావు దాదాపు నాలుగు దశాబ్దాల కిందట ఇక్కడ ప్రభుత్వం పట్టుగూళ్లను రైతుల నుంచి కొనుగోలు చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. అంతకుముందు రైతుల నుంచి ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేస్తూ దోపిడీ చేసే వారని దీనికి ఆనాడే అడ్డుకట్ట వేసి ఈ ప్రాంత రైతులను, రీలర్లను ప్రోత్సహించారని అన్నారు. దశాబ్దాల కిందట నిర్మించిన ఈ మార్కెట్లోకి వర్షం పడితే నీరు వచ్చి చేరి శిథిలావస్థకు చేరుకున్నందున నూతన భవనం నిర్మిస్తున్నామన్నారు. హిందూపురం అభివృద్ధి అంటే ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యత ఇస్తారని అందుకే రాష్ట్రం లోనే అభివృద్ధిలో మన నియోజకవర్గం ఐదో స్థానంలో నిలిచిందని అన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం రూ. 30 వేల కోట్లకు పైగా నిధులను మంజూరు చేసింది అన్నారు. హంద్రీ నీవా కాల్వ కోసం 45 టీఎంసీల నీటిని కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. హిందూపురంలో పట్టుగూళ్ల నుంచి ఉత్పత్తులను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేస్తామని, అన్నిచోట్ల తెలుగు వాళ్ళు, తన అభిమానులు ఉన్నారని చెప్పారు. పట్టుగూళ్ల నూతన మార్కెట్ కు సెంట్రల్ సిల్క్ బోర్డు సభ్యుడుగా ఉన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కూడా కృషి చేశారని అన్నారు. 80 కోట్ల ఇన్సెంటివ్ బకాయిలు కేంద్రం నుంచి వచ్చేలా తాను కృషి చేస్తానన్నారు.



. ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ



హోటల్ లో టీ తాగుతున్న బాలయ్య

సమావేశంలో ఎమ్మెల్యే పి ఏ లు డాక్టర్ సురే ంద్ర, వీరయ్య, శ్రీనివాసరావు, బాలాజీ తోపాటు సిల్క్ బోర్డు కేంద్ర జాయి ంట్ సెక్రెటరీ ఐఎఫ్ఎస్ నరేష్, రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ అరుణ కుమారి, ఆర్ అండ్ బి ఎస్.ఇ. సంజీవయ్య, మున్సిపల్ చైర్మన్ రమేష్, మాజీ చైర్మన్ అనిల్ కు మార్, పట్టణ టీడీపీ అధ్యక్షులు వెంకటేష్, రైతు నాయకు లు, రీలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యకర్త హోట ల్లో టీ తాగిన బాలయ్య అంతకు ముందు లేపాక్షి మండలం పర్యటన ముగించుకొని పట్టణంలోని శ్రీకంఠపురం వచ్చిన బాలయ్య పార్టీ కార్యకర్త విజ్ఞప్తి మేరకు ఆమె టి హోటల్ లో వెళ్ళి అక్కడ గ్రీన్ టీ తాగారు. కిరికెరలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. బాలంపల్లిలో మోడల్ స్కూల్లో కోటి 25 లక్షల రూపాయలతో నిర్మించిన హాస్టల్ భవనాన్ని ప్రారం భోత్సవం చేశారు. ముదిరెడ్డిపల్లి లో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారం భించి నూతన సిసి రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ చేశారు. సాయంత్రం రైల్వే రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించారు. తదుపరి మార్కెట్ యార్డులో 8 లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి, యార్డ్ కార్యదర్శి లో సూపర్వైజర్లు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలు ధరిద్దాం.. నేతన్నను కాపాడుకుందాం

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు - అసెంబ్లీ ఆవరణంలో చేనేత స్టాల్స్‌ను సందర్శించిన సునీత

అనంతపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త బ్యూరో

చేనేతల చేతుల మీదుగా తయారైన వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరిం చాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. చేనేత, జౌళి పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో శాసనసభ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత స్టాల్స్ ను శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మంత్రులు సహచర శాసనసభ్యులతో కలిసి ఆమె సందర్శించారు. ఏపీ వ్యాప్తంగా పేరుగాంచిన వస్త్రాలను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనకు ఉంచారు. అక్కడ స్టాల్స్ ను పరిశీలించి, ఏ వస్త్రం ఎలా తయారు చేశారు. దాని ధర ఎంత వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. మన చేనేతలు ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి గడించారన్నారు.

అయితే నేటి ఆధునిక కాలంలో ఫ్యాషన్ వెంట పరుగులు తీస్తూ.. చేనేత వస్త్రాల వాడకం తగ్గిం చారన్నారు. ఎవరి అభిరుచికి తగిన విధంగా వారు వస్త్రాలు ధరించినా.. చేనేతల్ని కాపాడుకో వాల్సి న బాధ్యత మనపై ఉందన్నారు. ధర్మవరం పట్టుచీరలు, మంగళగిరి కాటన్ చీరలు, ఉప్పాడ,





చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

జమదాని, వెంకటగిరి, పెద్దాపురం, పులుగుర్త, కదిరి, బందర్, పొందూరు వంటి ప్రాంతాల్లో సంప్ర దాయ పట్టు, నూలు వస్త్రాలను, ఆధునిక డిజైన్లతో తయారు చేస్తున్నా రన్నారు. చేనేతల చేతుల మీదుగా తయారైన వస్త్రాలు మనం ధరిస్తే.. వారిని ప్రోత్సహించిన వారం అవుతామన్నారు. వారంలో కనీసం రెండు రోజులైనా చేనేత వస్త్రాలు ధరించాలని కోరారు. మన ప్రాచీన కలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

# వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప కుమారుడు నరేంద్ర, ఉమ (దివ్యశ్రీ) వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు ఆశీర్వదించి దీవెనలు అందించారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో జరిగిన వివాహ వేడుకల్లో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, అనంతపురం మాజీ పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య తదితర ప్రముఖులు పాల్గొని నూతన దంపతులు నరేంద్ర, ఉమ(దివ్యశ్రీ) లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో అనంతపురం ఉమ్మడి జిల్లాల్లోని పలు ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులతోపాటు సరిహద్దు కర్ణాటక ప్రాంతాలైన బళ్ళారి, చిత్రదుర్గ, దావణగెరే, రాయచూర్ తదితర జిల్లాల నుండి ప్రముఖులు హాజరై నూతన దంపతులకు తమ ఆశీస్సు లు అందించారు. కుల, మత రాజకీయాల కతీతంగా అన్ని సామాజిక వర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, సామాన్య ప్రజలు, పలు శాఖల అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు ఈ వివాహ వేడుకలకు హాజరై నూతన దంప



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న జడ్పీ చైర్మన్ గిరిజ మ్మ

తులను ఆశీర్వదించి అభినందిం చారు. ఈ సందర్భంగా ప్రముఖులు నూతన దంపతుల తో మాట్లాడుతూ మీ దాంపత్య జీవితం కలకాలం సుఖసంతోషాలతో సాగాలని ఆ భగవం తుడు ఆశీస్సు లు మీ దంపతులకు కలగాలని వారు దీవించారు. ఈ వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన ప్రముఖులు, అధికా రులు, సామాన్య ప్రజలకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, సరస్వతి దంపతులు, వారి వియ్యంకులు పొగాకు రామచంద్ర, వరలక్ష్మి దంపతులు అభినందనలు తెలిపారు.

# మడకశిర ప్రజల నీటి సమస్యకు పరిష్కారం చూపండి

## సమస్య పరిష్కారానికి తక్షణ సహాయంగా రూ.5కోట్లు ఇవ్వండి - ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలపై ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలను మార్చండి - ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు విజ్ఞప్తి

## బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం దృష్టికి మడకశిర సమస్యలు

మడకశిర టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గం కర్ణాటక రాష్ట్రానికి ఆనుకుని ఉందని, సముద్ర మట్టానికి సుమారు 2వేల అడుగుల ఎత్తులో ఉండడం వల్ల మా నియోజకవర్గంలో తాగు,సాగు నీటి సమస్య దశాబ్దాలుగా పేరుకుపోయి ఉందని మడకశిర నియోజకవర్గ ప్రజల దీర్ఘకాల సమస్యను పరిష్కరించేందుకు తక్షణ సహాయం క్రింద రూ.5కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమం డలి సభ్యులు మరియు శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు కోరారు.

ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం శాసనసభలో ఎమ్మెల్యేల స్పెషల్ మెన్షన్స్ సందర్భంగా ఎం. ఎస్.రాజు తమ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను సూటిగా, స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మడకశిర ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించడానికి 20నెలల కాలంలో 200బోర్లు వేశామని వివరించారు. భూగర్భ జలాలు లేకపోవడంతో ప్రతి గ్రామంలోనూ ఈ సమస్య ఉండడం వల్ల సమస్య పెద్దగా ఉందని, ఈ సమస్యను పరిష్కరిం చడానికి అత్యవసర నిధులు రూ.5కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మడకశిర నియోజకవర్గంలోని 5 మండలాలు, ఒక మున్సిపాలిటీలో ఉన్న ఈ సమస్యను శాశ్వ తంగా పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల మీదుగా ఉన్నటు వంటి 11కేవీ, 33కేవీ విద్యుత్ వైర్ల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ఈ వైర్లను తొలగించేందుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని శాసనసభ వేదికగా కోరారు. ఇలా నియోజకవర్గంలోని ప్రతి సమస్యను ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లి సుదీర్ఘకాల సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు.



ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

# దానధర్మాలకు నెలవు రంజాన్

## - ఘనంగా ప్రారంభమైన తొలిరోజు ఉపవాసాలు

## - దీక్షాపరులను గౌరవించాలన్న జనాబ్ కేఎం షఫీవుల్లా

అనంతపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త బ్యూరో

ఇస్లాం ధర్మాన్ని శ్రద్ధాభక్తులతో పాటించే ముస్లిం సమాజాన్ని మరింత నియమనిష్టలతో నడిపించడానికి గురువారం నుంచి రంజాన్ పర్వదినాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముప్పైరోజులపాటు ఆనందోత్సాహాలతో, నిబ్బరదతతోనే సాగే ఉపవాస దీక్షలకు, విశేష ప్రార్థనలకు నగరంలోని ప్రధాన మసీదులైన పాతూరులోని జామియాతోపాటూ జిల్లా వ్యాప్తంగా మసీదులు పవిత్ర రంజాన్ మాసంలో వచ్చిన తొలిరోజును ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి ఉపవాసాలు, సాయంత్రం ఇఫ్తార్‌తో ఉపవాస దీక్ష విరమణ, రాత్రి తరావీ నమాజ ఒకదాని వెంట మరోటి నేత్రపర్వంగా సాగాయి. పలువురు మత పెద్దలు రంజాన్ పర్వదినాల విశిష్టతను మసీదుల్లో తెలియజేశారు. అదే విధంగా నాల్గు దశాబ్దాలుగా జామియా మసీదు ముతవల్లీగా ఉన్న జనాబ్ కేఎం షఫీవుల్లా రంజాన్ విశిష్టతను వెల్లడించారు. ఉపవాసాలలో తీసుకోవాల్సి న జాగ్రత్తలను సూచించారు.

**సాటి మనిషి ఆకలిని గుర్తించడమే :** ఈ పవిత్ర మాసంలో విధిగా పాటించే నియమ నిబంధనలన్నీ మనిషిని ఆరోగ్యవంతుడిగా, మారుస్తాయి. ఖురాన్ పఠనం మాసమంతా చేస్తూ ప్రశాంత జీవితం గడపడానికి రంజాన్ మాసం దోహదపడుతుంది. మనిషిని ఉన్నతుడిగా తీర్చిదిద్దేందుకు దైవదూత మహమ్మద్ ప్రవక్త(స) ద్వారా భూవికి చేరిన పవిత్ర ఖురాన్ ఆద్యంతం జ్ఞానమార్గమే పవిత్ర ఖురాన్, ఉదయం నుంచి సాయంత్రం వరకు చేసే కఠిన ఉపవాసాలు, ఐదు సార్లు చేసే నమాజు, రాత్రి తరావీ నమాజు వంటి వాటి వల్ల ఆరోగ్యంతో పాటూ ఒత్తిడిని జయించి మానసిక ప్రశాంతతను ఇస్తుంది. ముఖ్యంగా సాటి మనిషి ఆకలిని తీర్చడం కోసం విధిగా చేసే దానధర్మాలు, స్వార్థం వీడి సమాజానికందించే జకాతు వంటి నియమాలు మనిషిని ఉన్నతునిగా తీర్చి దిద్దుతాయనడంలో సందేహం లేదు.



జాబియా మసీదు ముత వల్లి కెఎం.షఫీవుల్లా

**దీక్ష చేసే వారిని ప్రోత్సహించాలి :** ఇస్లాం ధర్మంలో ఉపవాసాలను చేస్తున్న వారిని గౌరవించడమనేది ఎంతో విలువైంది. ఇతరులు ఉపవాస చేయకున్నా దీక్ష పాటించే వారి వద్ద భక్తి భావం పెంచేలా మన ప్రవర్తన ఉండాలి. ఉపవాస దీక్ష చేసే వారిని గౌరవిస్తూనే వారి ముందు ఆహార పదార్థాలను కానీ, పానీయాలను కానీ ముట్టుకోకుంటే మనకూ ఆ పుణ్యఫలం వస్తుంది. రంజాన్ వచ్చిందంటే కఠోర నియమాలను పెట్టడం వెనుక మనిషి అభివృద్ధి కావడానికి, ఆరోగ్యవంతుడు కావడమే ప్రధాన ఉద్దేశ్యం.ప్రధానంగా జకాతు పాటించడం చేస్తేనే ఉపవాసాలకు తగిన ఫలితం ఉంటుంది. నియమబద్ధమైన ఉపవాసంతోనే సర్వశ్రేష్టుడైన అల్లాహ్‌ను మెప్పించగలం.

# జంట హత్య కేసులో నిందితులు అరెస్టు

## - భూ సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి : సిఐ కౌలుట్లయ్య

శింగనమల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో ఇటీవల జరిగిన జంట హత్య కేసులో నింధితులను బుధవారం అరెస్టు చేశారు. శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య హత్యకు దారితీసిన పరిస్థితులు, నింధితులు ఉపయో గించిన ఆయుధాలు, అరెస్టు వివరాలు తదితరాలను మీడియాముందు తెలియజేశారు. ఈ నెల 2వ తేది రాత్రి 10:30 గంటల సమయంలో మండల పరిధిలోని తరిమెల గ్రామంలో దండోరా నల్లప్ప అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు. అతను చనిపోయిన తర్వాత భూమి, ఇల్లు విషయంలో తన రెండోభార్య అయిన దండోరా యల్లమ్మ, ఆమె కుమారుడు దండోరా అంబే ద్కర్ అలియాజ్ చిన్నలు నల్లప్ప, మొదటి భార్య లక్ష్మిదేవి, కుమారులకు తెలియకుండా యల్లమ్మ ఆమె పేరు మీదికి భూమి ఇల్లు మార్చుకున్నారని ఆ విషయంలో మొదటి భార్య లక్ష్మిదేవి, కుమారుడు దండోరా మాదిగ జగజ్జీవన్‌రామ్ అలియాజ్ మోహ న్, దండోరా ఓంకార్లు, అతని స్నేహి తులైన శ్రీనివాసులు, సాయికిరణ్‌లు కలిసి రెండోభార్య వారి స్వగృహంలో మాట్లాడుకుంటున్న సమయంలో మొదటి భార్యకు చెందిన కుమారులు, స్నేహితులు మారణాయుధాల (కొడవళ్ళ)తో దాడిచేసి విచక్షణ రహి తంగా నరికారు. ఈ సంఘటనలో కొడుకు అక్కడికక్కడే పడిపోవడంతో తల్లి మాత్రం ఎదురింటిలోకి పరుగులు తీసింది. కొన ఊపిరితో ఉన్న అతనిని బండరాయి వేసి దారుణంగా హతమార్చారు. అనంతరం ఎదురింటిలోకి పరుగులు తీసిన దండోరా యల్లమ్మపై దాడిచేసి గొంతుకోసేసి తలను మొం డెంను వేరు చేసి తలను పట్టుకుని వీధిలో తిరిగి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసినట్లు సిఐ కౌలుట్లయ్య తెలిపారు. జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు తమకు వచ్చిన సమాచారం మేరకు బుధవారం(18వతేది) సాయ ంత్రం పాత కల్లూరు, తరిమెల రోడ్డు పక్కన ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఎదురుగా నింధితులు ఉన్నారన్న పక్కా సమాచారంతో అరెస్టు చేసినట్లు వారు తెలిపారు.



నింధితుల అరెస్టును చూపుతున్న పోలీసులు



హత్యకు వాడిన కత్తులు, సెల్ ఫోన్లు ప్రదర్శిస్తున్న దృశ్యం

**భూ సమస్యలు ఉంంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలి :** గ్రా మాలలో భూ సమస్యలు ఏర్పడితే సామరస్యంగా పరిష్కరించుకోవాలని, సమస్యల పరిష్కారానికి మండల రెవెన్యూ అధికారులు, పోలీసులు, జిల్లా రెవెన్యూ అధికారులు అనేక మంది ఉన్నారని, అనవసరంగా ఆవేశానికి లోనై ఘర్షణలకు, దాడులు, హత్య యత్నాలకు పాల్పడితే చట్టం నుంచి తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. ఈ పత్రికా సమావేశంలో శింగనమల ఎస్ఐ విజయ్‌కుమార్, నార్పల ఎస్ఐ సాగర్, గార్లదిన్నె ఎస్ఐ మహ్మద్ గౌస్, శింగనమల ఏఎస్ఐ చితంబరయ్య, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్రంలో చేనేత కళాకారులకు ప్రోత్సాహం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో చేనేత కళాకారులకు ప్రోత్సాహం కల్పించాలన్న లక్ష్యంతో చేనేత, జౌలు పరిశ్రమ శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత పరిశ్రమ స్టాల్స్ ను తన సహచర ప్రజా ప్రతినిధులతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సందర్శిం చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన వివిధ దుస్తులను ఇందులో ప్రదర్శించారు. చేనేత వస్త్రాలు ధరించి మన సాంప్రదాయ కలను నిలబెట్టాలని గొప్ప సందేశాన్ని అందించడం నిజంగా గొప్ప విషయం అని ఈ సందర్భంగా చేనేత రంగానికి తనవంతు మద్దతుగా కొన్ని దుస్తులను ఎమ్మెల్యే కొనుగోలు చేశారు.



చేనేత వస్త్రాలు కొనుగోలు చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# ట్రైనీ కానిస్టేబుళ్లతో జిల్లా ఎస్పీ పి జగదీష్ సమావేశం

## నూతన ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం శిక్షణార్థులతో కలిసి భోజనం సమస్యలపై నేరుగా స్పందన

## ఉత్తమ కానిస్టేబుళ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎస్పీ వెల్లడి

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీస్ డిటిసిలో శిక్షణ పొందుతున్న 101 మంది ట్రైనీ కానిస్టేబుళ్లతో జిల్లా ఎస్పీ పి జగదీష్ గురువారం సమావేశమయ్యారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని శిక్షణలో భాగం చేయాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ల్యాబ్ ద్వారా శిక్షణార్థులు సైబర్ అవగాహన, డిజిటల్ రికార్డులు, నూతన పోలీసింగ్ విధానాలపై ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందగలరని ఎస్పీ పేర్కొన్నారు. శిక్షణార్థుల వసతులపై ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎస్పీ వసతి గృహాలు, భోజనశాల, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, శిక్షణార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా వారిలో ఆత్మీయతను పెంపొందించారు. పరిశుభ్రత, పోషకాహారం ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. శిక్షణార్థుల ఆరోగ్యం మరియు శ్రేయస్సు పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు అనంతరం శిక్షణార్థులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ఇండోర్ మరియు ఔట్‌డోర్ శిక్షణా కార్యక్రమాల పురోగతిని ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. తరగతుల నిర్వహణ, ఫిజికల్ ట్రైనింగ్, డ్రిల్, చట్టాలపై అవగాహన వంటి అంశాలపై శిక్షణార్థులతో చర్చించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా డిటిసి డీఎస్పీ దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి అవకాశం కల్పించారు. శిక్షణతో పాటు మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాద, చట్టపరమైన అవగాహన వంటి అంశాలు ప్రతి కానిస్టేబుల్‌కు అత్యంత ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయడం పోలీస్ విభాగపు ప్రధాన బాధ్యత అని, చట్ట పరిధిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, సిఐ యువరాజు, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నూతన అధునిక కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభిస్తున్న దృశ్యం



సమావేశంలో పాల్గొన్న ట్రైని కానిస్టేబుల్స్

# సామ్రాజ్యవాదం పెట్టుబడిపై సమీక్ష సమావేశం

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

సిపిఎం జిల్లా కార్యాలయం గణేనాయక్ భవన్లో కా.బాలరంగయ్య అధ్యక్షతన ఈనెల 21న రెడ్బుక్ డే సందర్భంగా సామ్రాజ్య వాదం పెట్టుబడిదారి విదానపు అత్యున్నత దశ అంశంపై సదస్సు నిర్వహించారు. ఈసదస్సు కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ హాజరై మాట్లాడుతూ రెడ్బుక్ అంటే ఆనాటి పెట్టుబడిదారీ వ్యవస్థ, పాలన పద్దతులకు వ్యతిరేకంగా,సామ్రాజ్యం వాదంఅంటే? సరుకులు ఉత్పత్తి, పెట్టుబడిదారుల లాభాల కోసం. విద్యుత్, రైల్వే, ఇనుము లాంటి వాటిపై గుత్తాదిపత్యమే.బ్యాంకులు పై పెత్తనం వీరిదే .డబ్బు పెట్టుబడులు పెరగ టానికి కారణం సామ్రాజ్యవాదం. పరిశ్రమ అదిపతుల లాభాల కోసం పంటల మార్పిడి, వాణిజ్య పంటలు పెంచి పరిశ్రమల పేరుతో రాజకీయ ఆధిపత్యం కోసం యుద్దాలు చేసి రాజ్యాలు ఏర్పాటు చేసి పాలకులుగా మారారు. బహుల జాతి సంస్థల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ పై ఆధిపత్యం కొరకు 1914లో మొదటి ప్రపంచ యుద్ధం. ఉత్పత్తి పై కొన్ని కంపెనీలు గుత్తాదిపత్యము.ప్రభుత్వ రంగాన్ని, సహజ వనరులను కొల్లగొట్ట డం,కంపెనీ ల ఆలోచన. మరి కార్మికుల,ప్రజా సమస్యలు పరిష్కరించే బాధ్యత ఎవరిది?సామ్రాజ్య వాదంపై విప్లవ పరిస్థితులు రష్యాలో అనుకూలంగా వున్నందున లెనిన్ కార్మిక వర్గానికి తట్టి లేపాడు. ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్య పెట్టుబడి ప్రభుత్వాలను ఏర్పాటు చేసి పాలనను తనకు అనుకూలంగా నడుపుతూ ప్రజలకు భారాలు కంపెనీలకు లాభాలు. ప్రజలకు అండగా వుండే కమ్యూనిస్టు లను అదికారానికి రాకుండా కంపెనీలు, మతత త్వం పెట్టు బడి కలిసి పోయారు. కంపెనీల లాభాల కోసం అమెరికా ప్రపం చ వ్యాప్తంగా యుద్దాలు ప్రారం భించింది.



సి పీఎం రాష్ట్ర కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు వి, రాంభూపాల్

ఈకార్యక్ర మంలో పాల్గొన్న వారు రాష్ట్ర నాయ కురాలు సావిత్రి, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, కార్యదర్శి వర్గ సభ్యులు రామిరెడ్డి, నాగేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు నాగమణి, రామాం జనేయులు, ఆర్.వి, నాయుడు, నగర కమిటీ సభ్యులు ఇర్ఫాన్, ,రాయుడు, శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలకు నారా లోకేష్ ఆత్మీయ విందు

( మొదటి పేజీ తరువాయి ) గడుపుతూ కలిసి భోజనం చేశారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన విందులో ఉమ్మడి అనంతపురం జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, సత్య కుమార్ యాదవ్, సవిత , ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బి కే పార్థసారథి తో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాత్రం ఈ విందు కు హాజరుకాలేదని తెలుస్తోంది.. ఎమ్మెల్యేలు,ఎంపీ లు కొందరు తల్లిదండ్రులతో,కొందరు భార్య పిల్లలతో,మనవళ్ళు,మనవరాళ్లతో విందు కు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ అనంతపురం, హిందూపురం పార్లమెంటు నియోజకవర్గాల పరిధి కూటమి ప్రజాప్రతినిధులు కుటుంబసభ్యులకు ఉండవల్లి నివాసంలో ఇచ్చిన విందు ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది అని,పిల్లల ఆటలతో సందడిగా సాగింది అని ఆయన చెప్పారు.మా ఇంటికొచ్చిన సోదరీమణులకు మా నియోజకవర్గం చేనేత కళాకారులు నేసిన పట్టుచీరలు కానుకగా ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది అన్నాను .ప్రజాప్రతినిధులు నాకు ఇచ్చిన వినతులు తాజా స్థితిని వివరిస్తూ రూపొందించిన నివేదికను వారికి అందజేశాను అని నారా లోకేష్ చెప్పారు..ఇదిలా ఉండగా మంత్రి నారా లోకేష్ ఇచ్చిన విందు సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ విలేకరులతో మాట్లాడుతూ ఈ ఆత్మీయ కలయిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అన్న తేడాలు లేకుండా అందరం ఒకే కుటుంబమన్న భావన కనిపించిందన్నారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇది ఒక నూతన ఒరవడి అన్నారు. చిన్న వయసులోనే ఇంత పరిణితితో వ్యవహరించే నాయకుడిని తాము ఎప్పుడూ చూడలేదన్నారు. భవిష్యత్ లో ఆయన ఉన్నత శిఖరాలకు వెళ్తారని సునీత, శ్రీరామ్ అన్నారు...





